ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 18.03.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

**1.** లోక్‌సభ ఈరోజు 2026-27 సంవత్సరానికి సంబంధించి వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ పరిధిలోని నిధుల మంజూరుపై చర్చ, ఓటింగ్‌ను చేపడుతుంది.

**2.** పశ్చిమ ఆసియాలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న యుఏఈ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు.

**3.** గిరిజన సమాజాల సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించే 'భారత్ ట్రైబ్స్ ఫెస్ట్ 2026' ను కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరం ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు.

**4.** ఇజ్రాయెల్ జరిపిన దాడిలో తమ జాతీయ భద్రతా విభాగం అధిపతి అలీ లారిజానీ, బాసిజ్ బలగాల అధినేత ఘోలాం రెజా సోలేమాని మరణించినట్లు ఇరాన్ ధృవీకరించింది.

## PARLIAMENT TODAY

లోక్‌సభ ఈరోజు 2026-27 సంవత్సరానికి సంబంధించి వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ పరిధిలోని నిధుల మంజూరుపై చర్చ, ఓటింగ్‌ను చేపడుతుంది. అలాగే హోం మంత్రిత్వ శాఖ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, విద్యుత్ మంత్రిత్వ శాఖల గ్రాంట్ల

డిమాండ్లపై కూడా చర్చ, ఓటింగ్ జరగనున్నాయి.

నిన్న సాయంత్రం లోక్‌సభలో రైల్వే మంత్రిత్వ శాఖ గ్రాంట్ల డిమాండ్లపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్... గత దశాబ్ద కాలంలో నరేంద్రమోదీ ప్రభుత్వం రైల్వేలో పెద్ద మార్పులను తీసుకువచ్చిందని, అన్ని విభాగాల్లోనూ అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. నరేంద్రమోదీ నాయకత్వంలో గత 10 ఏళ్లలో రైల్వే ఆర్థిక స్థితిగతులు గణనీయంగా మెరుగుపడ్డాయని వైష్ణవ్ పేర్కొన్నారు.

**BYTE ... VAISHNAV**

మరోవైపు, నిన్న రాజ్యసభలో చర్చ అనంతరం 'అప్రాప్రియేషన్ బిల్లు 2026'ను లోక్‌సభకు తిరిగి పంపడంతో పార్లమెంట్ ఈ బిల్లును ఆమోదించింది. లోక్‌సభ ఇప్పటికే ఈ బిల్లుకు ఆమోదం తెలిపింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సేవల కోసం భారత కన్సాలిడేటెడ్ ఫండ్ నుండి అదనపు మొత్తాలను చెల్లించడానికి, వినియోగించుకోవడానికి ఈ బిల్లు అనుమతినిస్తుంది.

రాజ్యసభలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వివరాలను వెల్లడించారు. ఎకనామిక్ స్టెబిలైజేషన్ ఫండ్ కోసం కేంద్రం  57 వేల 381 కోట్లకు పైగా నిధులు ఇస్తోందని తెలిపారు. రాబోయే రబీ సీజన్‌కు అవసరమైన అదనపు అవసరాలను తీర్చడానికి ఎరువుల సబ్సిడీ కోసం 19 వేల 230 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. అలాగే జమ్మూ కాశ్మీర్ అభివృద్ధి అవసరాల కోసం కేంద్ర సహాయంగా 5 వేల కోట్లు అందజేస్తున్నామని సీతారామన్ పేర్కొన్నారు.

NSD

## PM - UAE PREZ

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్  అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. పశ్చిమ ఆసియాలో నెలకొన్న ప్రస్తుత

పరిస్థితులపై ఇరువురు నేతలు చర్చించారు. అమాయకుల ప్రాణనష్టం, యూఏఈపై జరుగుతున్న అన్ని దాడులను భారత్ తీవ్రంగా ఖండిస్తుందని మోదీ సోషల్ మీడియా పోస్ట్ లో పునరుద్ఘాటించారు.

హోర్ముజ్ జలసంధి గుండా సురక్షితమైన, స్వేచ్ఛాయుతమైన నౌకాయానాన్ని కొనసాగించడం చాలా ముఖ్యమని ఇరు పక్షాలు అంగీకరించాయి. ఈ ప్రాంతంలో శాంతి, భద్రత, స్థిరత్వాన్ని వీలైనంత త్వరగా పునరుద్ధరించడానికి కలిసి పనిచేస్తామని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఇదే సమయంలో, ప్రధానమంత్రి నరేంద్రమోదీ యూఏఈ అధ్యక్షుడికి ముందస్తు ఈద్ శుభాకాంక్షలు తెలిపారు.

NSD

**AIR INDIA - WEST ASIA**

పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్తతల దృష్ట్యా ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ ఈరోజు ఆ ప్రాంతానికి 50 విమానాలను నడపనున్నాయి. ఇందులో 26 షెడ్యూల్డ్ - 24 నాన్-షెడ్యూల్డ్ సర్వీసులు ఉన్నాయి. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఘర్షణల కారణంగా విమాన రాకపోకలకు అంతరాయం ఏర్పడిన సంగతి తెలిసిందే.

NSD

**BHARAT TRIBES FEST**

గిరిజన సమాజాల సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించే 'భారత్ ట్రైబ్స్ ఫెస్ట్ 2026' ఈరోజు ఢిల్లీలో ప్రారంభం కానుంది. ఈ ఉత్సవాన్ని ట్రైబల్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (TRIFED) సుందర్ నర్సరీలో నిర్వహిస్తోంది. కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరం దీనిని ప్రారంభిస్తారు. ఈ పండుగ ఈరోజు నుండి 30వ తేదీ వరకు జరుగుతుంది. దేశ వ్యాప్తంగా ఉన్న 78 వన్ ధన్ వికాస్ కేంద్రాలకు ప్రాతినిధ్యం వహిస్తూ 200కు పైగా స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో 300 మందికి పైగా గిరిజన కళాకారులు పాల్గొని తమ కళాఖండాలను ప్రదర్శిస్తారు.

NSD

**AMRIT UDYAN- SENIOR CITIZEN**

న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఉన్న అమృత్ ఉద్యాన్‌ను నిన్న 11 వేల మందికి పైగా వృద్ధులు సందర్శించినట్లు సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ తెలిపింది. వృద్ధులకు ఈ ఉద్యానవన సౌందర్యాన్ని ఆస్వాదించే అవకాశం కల్పించడంతో పాటు, వారి సామాజిక భాగస్వామ్యాన్ని, క్షేమాన్ని పెంపొందించే లక్ష్యంతో మంత్రిత్వ శాఖ ఈ ప్రత్యేక సందర్శనను ఏర్పాటు చేసింది. సందర్శన సమయంలో వృద్ధులు అమృత్ ఉద్యాన్‌లోని వివిధ విభాగాలను ఆసక్తిగా తిలకించారు.

NSD

**ఇంటర్**

తెలంగాణాలో ఈరోజు జరగనున్న ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం Modern Language Paper –II, Geography Paper-II కి Set:-A ప్రశ్నాపత్రం ఎంపిక చేశారు. విద్యార్థులు గమనించగలరు.

**DESK**

**IRAN---LARIJANI-KILLING**

ఇజ్రాయెల్ జరిపిన దాడిలో తమ జాతీయ భద్రతా విభాగం అధిపతి అలీ లారిజానీ, బాసిజ్ బలగాల అధినేత ఘోలాం రెజా సోలేమాని మరణించినట్లు ఇరాన్ ధృవీకరించింది. అమెరికా, ఇజ్రాయెల్‌తో జరుగుతున్న యుద్ధంలో లారిజానీ అత్యంత కీలకమైన వ్యక్తి. ఆయన దివంగత నేత ఆయతుల్లా అలీ ఖమేనీ, ఆయన కుమారుడు మొజ్తబాకు అత్యంత సన్నిహితుడు. ఇరాన్ నాయకత్వాన్ని బలహీనపరిచే లక్ష్యంతో ఇద్దరు అగ్రశ్రేణి భద్రతా అధికారులను హతమార్చినట్లు ఇజ్రాయెల్ ప్రకటించిన కొద్ది గంటలకే ఇరాన్ ఈ విషయాన్ని ధృవీకరించింది. టెహ్రాన్ తూర్పున ఉన్న పర్దిస్ జిల్లాలోని తన కుమార్తె నివాసంలో ఉన్న సమయంలో అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు లారిజానీని లక్ష్యంగా చేసుకున్నాయని ఇరాన్ వార్తా సంస్థ 'ఫార్స్' వెల్లడించింది.

NSD

**TRUMP - NATO**

ఇరాన్‌పై అమెరికా చేపట్టిన సైనిక చర్యలో చేరడానికి నాటో మిత్రదేశాలు నిరాకరించడాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శించారు. ఈ విషయంలో వాషింగ్టన్‌కు విదేశీ మద్దతు అవసరం లేదని చెప్పారు. నాటో దేశాలు వెనకడుగు వేసినప్పటికీ, తాము చేస్తున్న పనితో దాదాపు ప్రతి దేశం గట్టిగా ఏకీభవిస్తోందని ఆయన అన్నారు. ఇరాన్ ఏ రూపంలోనూ అణ్వాయుధాన్ని కలిగి ఉండటానికి అనుమతించబోమని ట్రంప్ స్పష్టం చేశారు. నాటో సభ్య దేశాల స్పందన తనకు ఆశ్చర్యం కలిగించలేదని, అమెరికా దళాలు ఇప్పటికే ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని గణనీయంగా దెబ్బతీశాయని పేర్కొన్నారు. ఆ విజయాల వల్ల ఇప్పుడు మిత్రదేశాల మద్దతు ఇక ఎంతమాత్రం అవసరం లేదని డొనాల్డ్ ట్రంప్ అభిప్రాయపడ్డారు.

NSD

**EC-CENTRAL OBSERVERS**

అస్సోం, కేరళం, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు 6 రాష్ట్రాల ఉప ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం 1,111 మంది కేంద్ర పరిశీలకులను నియమించింది. వీరిలో 557 మంది జనరల్ అబ్జర్వర్లు, 188 మంది పోలీస్ అబ్జర్వర్లు, 366 మంది వ్యయ పరిశీలకులు ఉన్నారు. వీరంతా ఈరోజు తమకు కేటాయించిన నియోజకవర్గాలకు చేరుకోవాలని ఎన్నికల సంఘం ఆదేశించింది.

NSD

**KERALAM - CAMPAIGN**

కేరళంలోని మూడు ప్రధాన రాజకీయ కూటములు తమ మొదటి విడత అభ్యర్థుల జాబితాలను విడుదల చేయడంతో రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. మరోవైపు, ఎన్నికల పరిశీలకులు ఈరోజు కేరళకు చేరుకోనుండగా, వ్యయ పరిశీలకులు ఇప్పటికే నిన్ననే రాష్ట్రానికి చేరుకున్నారు. నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ ఈనెల 23 అయినప్పటికీ, ప్రధాన కూటములు అభ్యర్థుల జాబితాలను ప్రకటించడంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యకలాపాలు ముమ్మరమయ్యాయి.

NSD

**SHUKLA** **MP-I** **18.03.2026**

**PARLIAMENT TODAY**

Lok Sabha will take up discussion and voting today on the Demands for Grants under the control of the Ministry of Agriculture and Farmers Welfare for 2026-27. The House is also scheduled to take up discussion and voting on the Demands for Grants under the control of Home Ministry, External Affairs Ministry and Power Ministry.

Replying to a discussion on Demand for Grants under the control of the Ministry of Railways in Lok Sabha last evening, Minister of Railways Ashwini Vaishnaw said, the Modi Government has brought big changes in the Railways in the last decade and has worked on all dimensions of the sector. He said, the financial health of Railways has improved significantly under PM Modi's leadership in last 10 years.

Meanwhile, Parliament passed The Appropriation Bill 2026 with the Rajya Sabha returning it to the Lower House after discussion yesterday. Lok Sabha had already given its approval to the Appropriation Bill. It seeks to authorise payment and appropriation of certain further sums from and out of the Consolidated Fund of India for the services of the financial year 2025-26.

Replying to the discussion in Rajya Sabha, Finance Minister Nirmala Sitharaman highlighted that Centre is giving 57,381.84 crore rupees for Economic Stabilisation Fund. She said fertiliser subsidy is 19,230 crores to meet additional requirements that may arise for the coming Rabi crop season. She said a sum of 5000 crores is being given to Jammu and Kashmir as central assistance to meet their development requirements.

**CB/Suparna/0354**

**SHUKLA MP-I 18.03.2026**

**PM - UAE PREZ**

Prime Minister Narendra Modi spoke with the President of United Arab Emirates (UAE) Sheikh Mohamed bin Zayed Al Nahyan yesterday. In a telephonic conversation, both leaders discussed the current situation in West Asia. Mr Modi said in a social media post that he reiterated India's strong condemnation of all attacks on the UAE that have resulted in loss of innocent lives and damage to civilian infrastructure. He added that both sides agreed on the importance of ensuring safe and free navigation through the Strait of Hormuz. During the conversation, the Prime Minister said that they will continue to work together for the early restoration of peace, security and stability in the region. Meanwhile, the Prime Minister also conveyed advance Eid greetings to the President of UAE.

**CB/SUPARNA/SHIVANG/ISHANI/0402**

**SHUKLA MP-I 18.03.2026**

**AIR INDIA - WEST ASIA**

Air India and Air India Express will operate 50 scheduled and non-scheduled flights to and from West Asia today. Of them, 26 will be scheduled and 24 will be non-scheduled services, Air India said in a statement. The ongoing conflict in the region involving the US, Israel and Iran has disrupted flight operations.

**CB/PTI/0348**

**SHUKLA MP-I 18.03.2026**

**BHARAT TRIBES FEST**

Bharat Tribes Fest 2026 will commence in the national capital from today, showcasing the cultural heritage and entrepreneurship of tribal communities. The fest is being organised by Tribal Cooperative Marketing Development Federation of India at Sunder Nursery and will be inaugurated by the Union Tribal Affairs Minister Jual Oram. The fest will be held from 18th to 30th of this month. Bharat Tribes Fest 2026 will feature over 200 stalls representing 78 Van Dhan Vikas Kendras and more than 300 tribal artisans from across the country.

**CB/SAKLEN/ISHANI/0530**

**SHUKLA MP-I 18.03.2026**

**AMRIT UDYAN- SENIOR CITIZEN**

Ministry of Social Justice and Empowerment has said that more than 11 thousand senior citizens visited the Amrit Udhyan at Rashtrapati Bhavan in New Delhi yesterday. The special visit organised by the Ministry was undertaken to provide senior citizens an opportunity to experience the beauty of the gardens and to promote their social participation and well-being. The Ministry said that during the visit, the senior citizens explored various sections of Amrit Udyan, which is widely known for its beautifully landscaped lawns, vibrant seasonal flowers, and unique horticultural designs. It noted that special transportation arrangements were made by the Delhi Transport Corporation to ease the visit of the senior citizens.

**CB/VISHNU/SHIVANG/0400**

**IRAN - LARIJANI KILLING**

Iran has confirmed the killing of National Security chief Ali Larijani and the head of Basij force Gholam Reza Soleimani in Israeli strike. Larijani was one of Tehran's most prominent figures in the ongoing war against the US and Israel and close confidant of slain leader Ayatollah Ali Khamenei and his son Mojtaba. The confirmation comes hours after Israel said it eliminated two of the top Iranian security official, including Larijani, in an Israeli strike aimed at weakening the Iranian leadership amid the ongoing conflict. Iran's Fars news agency said Larijani was targeted by American and Israeli fighter jets while he was at his daughter's house in the Pardis district east of Tehran. Israeli Defense Minister Israel Katz said Larijani and Soleimani were eliminated last night. The two leaders were key to Iran's violent crackdown on protests in January that challenged the regime's 47-year rule.

BBC/CNN/0515

**SHUKLA MP-II 18.03.2026**

**TRUMP - NATO**

US President Donald Trump has said that most NATO allies have declined to join the US military operation against Iran, criticising the alliance and asserting that Washington does not need foreign support. He added that despite their reluctance, almost every country strongly agreed with what we are doing, and that Iran cannot, in any way, shape, or form, be allowed to have a nuclear weapon. Trump said he was not surprised by NATO members' response. He also claimed that US forces had significantly degraded Iran's military capability. He said that because of those gains, allied support was no longer necessary. The comments build on remarks Trump made a day earlier in the Oval Office, where he expressed frustration that some US allies were not willing to contribute militarily.

**CB/IANS/0423**

**SHUKLA MP-I 18.03.2026**

**EC-CENTRAL OBSERVERS**

The Election Commission has deployed one thousand one hundred 11 Central Observers for the assembly elections of Assam, Kerala, Puducherry, Tamil Nadu and West Bengal and the bye-elections in 6 States. The Commission said that among them, 557 are General Observers, 188 Police Observers and 366 are Expenditure Observers. While announcing the

schedule for the general elections, Chief Election Commissioner Gyanesh Kumar said that the elections will be conducted in a violence-free and inducement-free manner so that each elector can cast their vote without fear. The poll body said that the Observers will function as the eyes and ears of the Commission in ensuring the objective is met. The Commission has directed that the Observers be stationed in their respective Assembly Constituencies by today. It has also asked the Observers to make public their contact details upon arrival and specify a time fixed every day for meeting the candidates, political parties or their representatives or any member of the public to hear their election-related grievances.

**CB/SAKLEN/RISHU/0519**

**SHUKLA MP-II 18.03.2026**

**SHUKLA:AARTI MP-I 18.03.2026**

**KERALAM - CAMPAIGN**

The election campaign in Keralam has gained fresh momentum following the release of the first phase of candidate lists by the three major political fronts. Meanwhile, election observers are scheduled to arrive in Keralam today, while expenditure observers had already reached the state yesterday. More from our correspondent:

**(v/c-Smithy M Palluruthy)**

***Even though the deadline for filing nominations is March 23, the announcement of the initial candidate lists by major Fronts has intensified campaign activities across Keralam. Informal campaigning had already been progressing in many regions even before official declarations were made.***

***The LDF and the NDA had earlier released their first lists. Yesterday evening, Congress, the prominent constituent of the UDF, announced a list of 55 candidates.***

***The Congress list includes 19 sitting MLAs, among them the Leader of the Opposition, V. D. Satheesan, who will once again contest from Paravur.***

***The CPIM, in its list released on Sunday, has fielded 56 sitting MLAs, including Chief Minister Pinarayi Vijayan.***

***The BJP, which announced a list of 47 candidates on Monday, has included State President Rajeev Chandrasekhar and Union Minister George Kurian among its nominees. SMITHY M PALLURUTHY/AKASHVANI NEWS/THIRUVANANTHAPURAM.***

***<><><>SMITHY M PALLURUTHY/THIRUVANANTHAPURAM/MAIL/0547***